# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 155 | పేజీలు : 08 | శనివారం | 13-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## పోటీ చేసేందుకు పవన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది

తెలంగాణకు వచ్చివెళ్లేందుకు, పోటీ చేసేందుకు పవన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది : రేవంత్ రెడ్డి

మీనాక్షి నటరాజన్ వ్యవహారంలో ఆర్వో బీజేపీ కార్యకర్తలా వ్యవహరించారన్న సీఎం

బీజేపీ నేతలు కిమ్ జాంగ్‌లాగే ప్రవర్తిస్తున్నారని విమర్శ

ఓట్ చోరీ లేకుంటే సీట్ చోరీ మాత్రమే బీజేపీకి తెలుసని విమర్శ

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ, తెలంగాణలో పవన్ కల్యాణ్ పర్యటన, పోటీ సహా బీజేపీ నేతల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. తనకు హిట్లర్ స్ఫూర్తని జరుగుతున్న ప్రచారంపై స్పష్టత నిచ్చారు.

**ఇప్పుడు సీట్ చోరీ కూడా మట్నదలుపెట్టింది**

ఇప్పటి వరకు బీజేపీ ఓటు చోరీ మాత్రమే చేసిందని, ఇప్పుడు సీట్ చోరీ కూడా మట్నదలుపెట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదన్న రేవంత్‌రెడ్డి, ఇందులో రిటర్నింగ్ అధికారి కమలం పార్టీ కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు.

**కిమ్ లాగనే బీజేపీ నేతలు తీరు**

బీజేపీ ఇప్పటిదాకా గాడ్సేను



## బెంగాల్‌కు టాటాను తిరిగి తీసుకొస్తాం

సీఎం సువేందు అధికారి ప్రకటన




- టాటా గ్రూప్‌ను తిరిగి పశ్చిమ బెంగాల్‌కు తీసుకొస్తామని సీఎం ప్రకటన
- 2008లో సింగూర్ నుంచి వెళ్లిపోయిన టాటా నానో ప్రాజెక్టు
- భూసేకరణలో పాత తప్పులు పునరావృతం కావని ప్రభుత్వం హామీ
- గత వామపక్ష, తృణమూల్ ప్రభుత్వాల విధానాలను విమర్శించిన సువేందు

## నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి: హరీశ్ రావు

2

## భారత నౌకలపై దాడి చేసింది ఇరాన్

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



భారత నౌకలపై ఇరాన్ డ్రోన్లతో దాడి చేసిందని ట్రంప్ ఆరోపణ

హార్మూజ్ జలసంధిలో ఈ ఘటన జరిగిందని వెల్లడి

శాంతి చర్చల నిబంధనలపై ఇరాన్ అబద్ధాలు చెబుతోందని విమర్శ

## మమతా బెనర్జీపై కోల్‌కతాలో ఎఫ్ఐఆర్



నేతాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో మమతపై ఓ స్థానికుడి ఫిర్యాదు


ఓ బహిరంగ కార్యక్రమంలో మతపరమైన విభేదాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారన్న ఫిర్యాదుదారుడు

సమాజంలో వైషమ్యాలు పెంచేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదు

## ప్రజల తీర్పే చరిత్రను మార్చింది..

ఏపీ పునర్నిర్మాణానికి కూటమి కట్టుబడి ఉంది: పవన్ కల్యాణ్

- ప్రజాస్వామ్యంలో తుది నిర్ణేతలు ప్రజలేనన్న పవన్
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కూటమి ఏర్పడిందని స్పష్టీకరణ
- ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకున్నామని వ్యాఖ్య



హైదరాబాద్ పల్స్,అమరావతి

ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పును మించిన శక్తి ఏదీ లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 ఎన్నికల్లో

## వివాదంపై సిట్ విచారణ జరిపించండి

మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి: కేటీఆర్

- ప్రతి అంశానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందన్న కేటీఆర్
- మీనాక్షికి వ్యతిరేకంగా కొందరు కాంగ్రెస్ నేతలు వ్యవహరించి ఉండొచ్చని వ్యాఖ్య
- పార్టీ ద్రోహులను రాహుల్ గాంధీ గుర్తించాలని సూచన



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అంశానికీ సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందని, అదే విధంగా ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి

## ఆరోపణల గుట్టు బట్టబయలైంది



జగన్ తప్పుడు ఆరోపణల గుట్టు బట్టబయలైంది: నారా లోకేశ్

డీఎస్సీపై జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేశారని ఆరోపణ

వాస్తవాలు, డేటాతో జగన్ ఆరోపణలు అబద్ధాలని తేలిపోయిందన్న లోకేశ్

న్యాయస్థానాలు కూడా ఆ వాదనలను కొట్టిపారేశాయని వెల్లడి

యువతకు అనవసర ఆందోళన కలిగించినందుకు జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

హైదరాబాద్ పల్స్,అమరావతి

మాజీ ముఖ్యమంత్రి జగన్ డీఎస్సీ విషయంలో తప్పుడు ప్రచారం చేసి, అభ్యర్థులను తప్పుదోవ పట్టించారని, దీనికి గాను ఆయన ఆంధ్రప్రదేశ్ యువతకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. జగన్ చేసిన ప్రతి ఆరోపణను వాస్తవాలు, డేటాతో సహా తప్పని

## వచ్చే వేసవిలోగా పనులు పూర్తిచేస్తాం

'వచ్చే వేసవిలోగా మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తిచేస్తాం'

మేడిగడ్డ బ్యారేజీ పనులను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయాలతో బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్న ఉత్తమ్

రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న మంత్రి



## కొల్లూరు మూకాంబిక అమ్మవారికి వెండి కత్తి సమర్పణ



హైదరాబాద్ పల్స్,కర్ణాటక

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ శుక్రవారం నాడు కర్ణాటకలోని ఉడుపి జిల్లాలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొల్లూరు మూకాంబికా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, తన మొక్కులో భాగంగా 1.6 కిలోల బరువున్న వెండి ఖడ్గాన్ని కానుకగా సమర్పించారు.తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తరపున విజయం సాధించి, మే నెలలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ రాష్ట్రం వెలుపల పర్యటించడం ఇదే తొలిసారి. ఢిల్లీ నుంచి విమానంలో మంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సుమారు 125 కిలోమీటర్ల దూరంలోని ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వచ్చిన విజయ్‌కు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని, దాదాపు 20 నిమిషాల పాటు గర్భగుడిలో గడిపి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గతంలో తమిళనాడు ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఎం.జి. రామచంద్రన్ (ఎంజీఆర్), జానకీ రామచంద్రన్, జె. జయలలిత సైతం ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకోవడం ఒక సంప్రదాయంగా వస్తోంది. వారి బాటలోనే విజయ్ కూడా అమ్మవారిని దర్శించుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.విజయ్ పర్యటన సందర్భంగా మంగళూరు విమానాశ్రయం, కొల్లూరు ఆలయ పరిసరాల్లో కర్ణాటక, తమిళనాడు పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఆయన పర్యటన పూర్తిగా ఆధ్యాత్మికమైనదని, ఇందులో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు లేవని అధికారులు వెల్లడించారు. దర్శనం అనంతరం విజయ్ తిరిగి చెన్నైకు బయలుదేరి వెళ్లారు

## 'పరీక్షల మేనిఫెస్టో'ను ప్రకటించిన సీజేపీ

దేశవ్యాప్త నిరసనలు ప్రారంభం

సావిత్రిబాయి పూలే పుణె విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిరసన

వందలాది మంది విద్యార్థులు, సీజేపీ అనుచరులు హాజరు



హైదరాబాద్ పల్స్,ఢిల్లీ

నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త ఆందోళనను ప్రారంభించింది కాక్రోచ్ జనతా పార్టీ. ఇందులో భాగంగా మహారాష్ట్రలోని సావిత్రిబాయి పూలే పుణె విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన నిరసనలో వందలాది మంది విద్యార్థులు, సీజేపీ అనుచరులు పాల్గొన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలంటూ ఒక 'పరీక్షల మేనిఫెస్టో'ను

## ఈసీని ఆశ్రయించండి

నటరాజన్ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



- కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరిస్తే ఎలక్షన్ కమిషన్‌ను ఆశ్రయించడం ఒక్కటే మార్గమని స్పష్టం

హైదరాబాద్ పల్స్,ఢిల్లీ

రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరిస్తే, ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించడం ఒక్కటే మార్గమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యసభ ఎన్నికల్లో తన నామినేషన్ తిరస్కరణను సవాలు చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షీ నటరాజన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయంలో తప్పు ఉంటే, దానికి సంబంధించిన పరిష్కారం

# బెంగాల్‌కు టాటాను తిరిగి తీసుకొస్తాం

మొదటి పేజీరువాయి

పశ్చిమ బెంగాల్‌లో పారిశ్రామిక పెట్టుబడులను తిరిగి పట్టాలెక్కించే పెట్టే దిశగా నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి కీలక ప్రకటన చేశారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం రాష్ట్రం నుంచి తరలివెళ్లిన టాటా గ్రూప్‌ను మళ్లీ వెనక్కి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం కోల్‌కత్తాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "టాటాలను మేము తిరిగి బెంగాల్‌కు తీసుకువస్తాం" అని ప్రకటించారు.సుమారు 18 ఏళ్ల క్రితం సింగూర్‌లో టాటా నానో కార్ల ఫ్యాక్టరీ ఏర్పాటుపై తలెత్తిన వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. నాటి వామపక్ష ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను వ్యతిరేకిస్తూ అప్పటి ప్రతిపక్ష నేత మమతా బెనర్జీ నేతృత్వంలో భారీ ఎత్తున ఉద్యమం జరిగింది. ఈ ఆందోళనల కారణంగా టాటా మోటార్స్ తన ప్రాజెక్టును గుజరాత్‌కు తరలించగా, ఈ పరిణామం బెంగాల్ పారిశ్రామిక రంగంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది.ఈ నేపథ్యంలో సువేందు అధికారి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. బలవంతపు భూసేకరణతో వామపక్ష ప్రభుత్వం, కేవలం ప్రచారానికే పరిమితమైన పరిశ్రమలతో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. తమ బీజేపీ ప్రభుత్వం అవినీతికి, మధ్యవర్తులకు తావులేకుండా పారదర్శక విధానాలతో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.2026 అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన బీజేపీ, 15 ఏళ్ల టీఎంసీ పాలనకు తెరదించిన విషయం విదితమే. గడిచిన మే నెలలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి, రాష్ట్ర పారిశ్రామిక పునరుజ్జీవనాన్ని ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా ప్రకటించారు.

# 'పరీక్షల మేనిఫెస్టో'ను ప్రకటించిన సీజేపీ

మొదటి పేజీరువాయి

విడుదల చేశారు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే. పేపర్ లీక్ అయినా, పరీక్షలు వాయిదా పడినా లేదా ఫలితాల ప్రకటనలో జాప్యం జరిగినా విద్యార్థులకు రూ.10,000 పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భారీ నియామక ప్రక్రియల సమయంలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని కోరారు. రద్దయిన పరీక్షలను 72 గంటల్లోగా నిర్వహించేందుకు వీలుగా ప్రతి పరీక్షకు ఒక ప్రత్యామ్నాయ తేదీని కేటాయించాలని దీప్కే అన్నారు.పేపర్ లీక్ అయినా, పరీక్షలు వాయిదా పడినా లేదా ఫలితాల ప్రకటనలో జాప్యం జరిగినా విద్యార్థులకు రూ.10,000 పరిహారం అందాలి.భారీ నియామక ప్రక్రియల సమయంలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలి.

రద్దయిన పరీక్షలను 72 గంటల్లోగా నిర్వహించేందుకు వీలుగా ప్రతి పరీక్షకు ఒక ప్రత్యామ్నాయ తేదీని కేటాయించాలి.ఆన్‌లైన్ అసెస్‌మెంట్‌కు బదులుగా జవాబు పత్రాల భౌతిక మూల్యాంకనం చేయాలి.పరీక్షలు లేదా ఫలితాలు ఆలస్యం కావడం వల్ల ప్రభావితమైన అభ్యర్థులకు వయో సడలింపు ఇవ్వాలి.పరీక్షలకు ముందు కంప్యూటర్ ఆధారిత పరీక్షా వ్యవస్థల తప్పనిసరి ఆడిట్‌లు నిర్వహించాలి. పరీక్షల నిర్వహణకు సంబంధించిన కాంట్రాక్టులను పూర్తిగా అర్హత (మెరిట్) ఆధారంగానే కేటాయించాలి.

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో పాల్గొన్న ఒక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. పరీక్షల అవకతవకలకు బాధ్యులైన వారిపై సకాలంలో చర్యలు తీసుకుని ఉంటే దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టే అవసరం ఉండేది కాదన్నారు. సీజేపీ మద్దతుదారులను "పాకిస్థానీయులు"గా ముద్ర వేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను కూడా దీప్కే తప్పుబట్టారు. గత దశాబ్ద కాలంగా ప్రజా చర్చ అంతా మతపరమైన అంశాల చుట్టూనే తిరుగుతోందని దీప్కే అన్నారు.

"ఈ ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి మా ఏకైక డిమాండ్ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడమే. కోటి మందికి పైగా విద్యార్థులు అన్యాయానికి గురయ్యారు. కానీ బాధ్యత తీసుకోవడానికి లేదా పదవి నుంచి తప్పుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. కోటి మంది విద్యార్థులు ముఖ్యమా లేక ఒక అసమర్థ మంత్రి ముఖ్యమా? అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయించుకోవాలి. హిందూ-ముస్లిం విభజనల ఆధారంగా సాగే రాజకీయాలకు తావు లేకుండా చూడటం మన బాధ్యత. ఇలాంటి అంశాలపై దృష్టి మళ్లడం వల్లే అభివృద్ధి కుంటుపడింది. దేశంలోని యువత ఈ రాజకీయాలతో విసిగిపోయిందనడానికి బొద్దింక ఒక సంకేతం. వ్యవస్థ పూర్తిగా పాడైపోయింది, ఆ బొద్దింకలే దానిని సరిదిద్దుతాయి." అని ఆయన అన్నారు.ఈ నిరసనలో పాల్గొన్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, దీప్కే నేతృత్వంలోని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. విద్యా రంగంలోని సమస్యలపై దృష్టి సారించేందుకు ఒక విద్యావంతుడైన యువకుడు చేస్తున్న ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు.అంతకుముందు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన సీజేపీ వ్యవస్థాపకుడు దీప్కే, ఈ నిరసన శాంతియుతంగా, రాజ్యాంగ పరిధిలోనే సాగుతుందని హామీ ఇచ్చారు. పూణె నుంచి దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించి, జైపూర్, లఖ్‌నవూ, అమృత్‌సర్, బెంగళూరు వంటి నగరాలకు ఈ ఉద్యమాన్ని విస్తరిస్తామన్నారు. శుక్రవారం లఖ్‌నవూలోని ఎకో గార్డెన్‌లో నిరసన జరగనుందని తెలిపారు. ఆ తర్వాత జూన్ 20న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సమావేశమవుతామని ఆయన చెప్పారు. ప్రభుత్వంతో చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, కానీ చర్చలకు బదులుగా ప్రభుత్వం సీజేపీ సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేస్తోందని ఆయన ఆరోపించారు.

# మమతా బెనర్జీపై కోల్‌కతాలో ఎఫ్ఐఆర్

మొదటి పేజీరువాయి

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీపై కోల్‌కతాలో ఎఫ్ఐఆర్ నమోదైంది. దక్షిణ కోల్‌కతాలోని నేతాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఓ స్థానికుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు సమాచారం.గత మార్చిలో ధర్మతలలో జరిగిన ఓ బహిరంగ కార్యక్రమంలో మమత చేసిన వ్యాఖ్యలు మతపరమైన విభేదాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఫిర్యాదుదారుడు ఆరోపించారు. ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు సమాజంలో భయాందోళనలు, వైషమ్యాలు పెంచేలా ఉన్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. మే నెలలో ఫిర్యాదు అందగా, తాజాగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు కూడా టీఎంసీకి సవాళ్లను తెచ్చిపెడుతున్నాయి. ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీలో అంతర్గతంగా అసంతృప్తి పెరుగుతోందనే చర్చ సాగుతోంది. కొందరు నాయకులు పార్టీకి దూరమవుతుండగా, మరికొందరు తమ రాజకీయ భవిష్యత్తుపై కొత్త నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో నెలకొన్న ఈ పరిణామాలు మమతా బెనర్జీ నాయకత్వానికి పరీక్షగా మారాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు చట్టపరమైన వివాదాలు, మరోవైపు పార్టీ అంతర్గత అసంతృప్తి నేపథ్యంలో టీఎంసీ భవిష్యత్‌పై చర్చ మరింత వేడెక్కుతోంది. ఈ పరిస్థితుల్లో మమతా బెనర్జీ తదుపరి రాజకీయ వ్యూహం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# ఈసీని ఆశ్రయించండి

మొదటి పేజీరువాయి

ఎన్నికల సంఘం వద్ద ఉంటుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్‌కర్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఎన్నిక ప్రక్రియ నడుస్తున్న దశలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న దాఖలాలు లేదా తీర్పులు ఏవైనా ఉంటే చూపించాలని పిటిషనర్ తరఫు న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. రెండేళ్లు శిక్ష పడే అవకాశం ఉన్న నేరపూరిత కేసులను మాత్రమే అభ్యర్థులు అఫిడవిట్‌లో వెల్లడించాల్సి ఉంటుందని మీనాక్షి నటరాజన్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. ప్రస్తుత కేసులో పిటిషనర్‌కు కేవలం కోర్టు సమన్లు మాత్రమే జారీ అయ్యాయని సింఘ్వీ తెలిపారు. ఒక చిన్న కేసును సాకుగా చూపి రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తప్పుగా తిరస్కరించారని వాదించారు. ఈ దశలో జోక్యం ధర్మాసనం నామినేషన్ తిరస్కరణపై ఈసీని ఆశ్రయించాలని సూచిస్తూ ద్విసభ్య ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# వివాదంపై సిట్ విచారణ జరిపించండి

మొదటి పేజీరువాయి

నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిత్వానికి సంబంధించిన వివాదంపైనా సిట్ విచారణ జరపాలని వ్యంగ్యం ప్రదర్శించారు.మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే కొందరు నాయకులు వ్యవహరించి ఉండవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది కూడా కాంగ్రెస్ వర్గాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేదాలు, వర్గపోరాటాలే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. పార్టీ ద్రోహులు ఎవరో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న హైదరాబాద్ నగర సమస్యలను పరిష్కరించకుండా భవిష్యత్ నగరాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. తాజాగా కురిసిన వర్షాలతో నగరంలో ఏర్పడిన పరిస్థితులు ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టాయని వ్యాఖ్యానించారు.అలాగే, కేంద్రం తీసుకురానున్న డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గేలా నిర్ణయాలు తీసుకుంటే బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# భారత నౌకలపై దాడి చేసింది ఇరాన్


మొదటి పేజీరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న భారత నౌకలపై దాడులకు పాల్పడింది ఇరాన్ అని ఆయన ధ్వజమెత్తారు. ఇరాన్ డ్రోన్లతో దాడులు చేసిందని తెలిపారు. అదేవిధంగా, ఇరు దేశాల మధ్య సాగుతున్న శాంతి చర్చల నిబంధనల విషయంలో ఇరాన్ అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు."గత రాత్రి హర్మూజ్ జలసంధిలో భారత నౌకలపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడులు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అయితే, ఏ నౌకపై జరిగిన దాడి గురించి మాట్లాడుతున్నారో, మాట్లాడుతున్నారో, అందుకు తగిన ఆధారాలేమిటనే అంశాలను ట్రంప్ స్పష్టంగా పేర్కొనలేదు. ప్రస్తుతం ఇరాన్ నుంచి ఈ ఆరోపణలపై ఎటువంటి స్పందన రాలేదు. శాంతి చర్చలకు సంబంధించి ఇరాన్ వెల్లడిస్తున్న సమాచారానికి, వాస్తవ ఒప్పందాలకు పొంతన లేదని ట్రంప్ ఆరోపించారు.గత కొంతకాలంగా హర్మూజ్ జలసంధి కేంద్రంగా అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇరాన్ చమురు ఎగుమతులను అడ్డుకోవడానికి అమెరికా నౌకా దిగ్బంధనాన్ని అమలు చేస్తుండగా, ప్రతిగా ఇరాన్ సైతం వాణిజ్య నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించింది. ఈ క్రమంలోనే ఇటీవల చోటుచేసుకున్న పలు పరిణామాల్లో భారత నావికులు ప్రాణాలు కోల్పోవడం గమనార్హం. సెట్టెబెల్లో, మారివెక్స్ వంటి నౌకలపై అమెరికా దళాలు జరిపిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మరణించగా, ఈ ఘటనలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

# నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి: హరీశ్ రావు

మొదటి పేజీరువాయి

**కరీంనగర్, జూన్12: రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్‌లోని హుజురాబాద్‌లో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని ఆరోపించారు. కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు.**



# ప్రజల తీర్పే చరిత్రను మార్చింది..

మొదటి పేజీరువాయి

ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ప్రభుత్వ మార్పునకు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చారిత్రక విజయానికి కారణమైన ప్రజలకు, కూటమి శ్రేణులకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు."రెండేళ్ల క్రితం ప్రజలు మాకు కేవలం అధికారాన్ని ఇవ్వలేదు.. ఒక పెద్ద బాధ్యతను అప్పగించారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితం. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం కూటమి ఏర్పడింది. అధికారాన్ని పంచుకోవడం కోసం కాదు.. బాధ్యతను పంచుకోవడం కోసం ఈ కూటమి ముందుకొచ్చింది" అని పవన్ అన్నారు. జనసేన కేవలం 21 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ, ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాల్లో విజయం సాధించడం తమపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధికి కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ఎన్డీయే ప్రభుత్వ సమష్టి కృషి వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోగలిగామని తెలిపారు. దేశంలో అత్యధిక కాలం నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.ఇటీవల జరిగిన విశాఖ స్టీల్ ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని పవన్ పేర్కొన్నారు. ఆ దుర్ఘటన కారణంగానే ఈ నెల 9న జరగాల్సిన కార్యక్రమాన్ని వాయిదా వేసి ఇప్పుడు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# వచ్చే వేసవిలోగా పనులు పూర్తిచేస్తాం

మొదటి పేజీరువాయి

వచ్చే ఏడాది వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం పనుల్లో వేగం పెంచింది. సాంకేతిక, హైడ్రలాజికల్ అధ్యయనాలు పూర్తి చేయడంతో పాటు సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లు సిద్ధం చేయాలని భావిస్తోంది. పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పనులను పర్యవేక్షిస్తుండటంతో కాళేశ్వరం పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే కొన్ని కీలకమైనవి పూర్తికాగా మరికొన్ని పరీక్షలు శరవేగంగా సాగుతున్నాయి.

పూర్తి చేయాలని సీఎం ఆదేశం

కాళేశ్వరం బ్యారేజీ మరమ్మతు పనులు చకచకా సాగుతున్నాయి. గోదావరికి, ప్రాణహితకు వరద ముందుగా ప్రారంభమైతే కొన్ని పరీక్షలకు ఇబ్బంది ఉంటుందని అంతకుముందే పరీక్షలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. కుంగిన మేడిగడ్డ బ్యారేజీతో పాటు సీపేజీ సమస్యను ఎదుర్కొన్న అన్నారం, సుందిళ్ల, బ్యారేజీల పునరుద్ధరణ, మరమ్మతులు చేపట్టడానికి పలు పరీక్షలను ఎన్డీఎస్ఏ సిఫార్సు చేసింది. పనులు జాప్యం చేయకుండా జూన్ ఆఖరులోగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాంక్రీటు సాంద్రతను తెలుసుకునేందుకు చేసే క్రాస్ హోల్ సిస్మిక్ మెథడ్ పరీక్ష కూడా ఇంకా చేయాల్సి ఉంది. ఇందుకు అవసరమైన బోర్ హోల్స్ వేసే విషయమై ప్రాజెక్టు ఇంజినీర్లు ఎన్డీఎస్ఏ సాయం కోరగా ఎన్డీఎస్ఏ కేంద్ర జల సంఘానికి లేఖ రాసింది.

జూలై తొలి వారానికి అధ్యయనాలు పూర్తి

2027 వేసవి నాటికి పునరుద్ధరణ పనులు పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని మంత్రి పరిశీలించారు. జులై తొలి వారానికి అన్ని అధ్యయనాలు పూర్తిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.

# ఆరోపణల గుట్టు బట్టబయలైంది

మొదటి పేజీరువాయి

నిరూపించామని ఆయన అన్నారు. ఈ మేరకు లోకేశ్ ట్వీట్ చేశారు."జగన్ రెడ్డి సృష్టించిన తప్పుడు ప్రచారం ఇప్పుడు పూర్తిగా బట్టబయలైంది. ఆయన చేసిన ప్రతి ఆరోపణను మేం వాస్తవాలు, డేటాతో సహా తప్పని నిరూపించాం. మేము మొదటి నుంచి ఏం చెబుతున్నామో అదే నిజమని ఇప్పుడు రుజువైంది.మా వాదనను న్యాయస్థానాలు కూడా సమర్థించాయి. జగన్ చేసిన నిరాధార ఆరోపణలను కోర్టులు కొట్టివేశాయి. దీంతో ఈ నియామక ప్రక్రియలో మా నిజాయతీ మరోసారి నిరూపితమైంది. లక్షలాది మంది అభ్యర్థులను తప్పుదోవ పట్టించి, వారిలో అనవసర ఆందోళన కలిగించిన ఆయన వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ పరిణామాలతో ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పూర్తి విశ్వాసంతో ముందుకు సాగుతోంది. వేలాది మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు అవకాశాలు కల్పిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం.ఇంత జరిగిన తర్వాత, రాష్ట్ర యువతను తప్పుదోవ పట్టించినందుకు వైఎస్ జగన్ గారు వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇది మా డిమాండ్" అంటూ నారా లోకేశ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# తెలంగాణకు వచ్చివెళ్లేందుకు, పోటీ చేసేందుకు పవన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది

మొదటి పేజీరువాయి

ఆదర్శంగా తీసుకుందని అనుకున్నామని, అయితే ఇప్పుడు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌ను ఆదర్శంగా తీసుకుందంటూ సీఎం వ్యాఖ్యానించారు. కిమ్ లాగనే బీజేపీ నేతలు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఉత్తరకొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, కానీ ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.సంఖ్యా బలం లేకపోయినా మధ్యప్రదేశ్‌లో మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి నంబర్ లేకపోయినా, పోటీలో ఎందుకు నిల్చున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో అటు ప్రజాస్వామ్య వ్యతిరేకిగా, ఇటు మహిళా వ్యతిరేకిగా బీజేపీ నిలబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదం నుంచి బయటపడేందుకే ఆ పార్టీ తమపై నేరపూరిత దాడికి దిగిందన్నారు.

తెలంగాణలో పవన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది

తెలంగాణకు వచ్చివెళ్లేందుకు, పోటీ చేసేందుకు జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అయితే ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్‌పై మంత్రులు మాట్లాడారని చెప్పుకొచ్చారు. శాంతి భద్రతల కారణంతోనే పవన్ ఇటీవల తలపెట్టిన మీటింగ్‌కు అనుమతి ఇవ్వలేదని వివరించారు. ఏపీలో జగన్ సభలకు ఎందుకు అనుమతి ఇవ్వట్లేదో పవన్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదని రేవంత్?రెడ్డి ఆరోపించారు.

ఎప్పుడూ చెప్పలేదు

హిట్లర్ తనకు ఆదర్శమని ఎప్పుడూ చెప్పలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవాళ్లు ఎవరైనా హిట్లర్ ఆదర్శమని అంటారా అని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు.

# భువనగిరి పురపాలక సంఘం పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాగా భాగస్వామ్యం కావాలి....**

**ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వదిలి కాటన్ బ్యాగులను వాడాలి....**

**మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
భువనగిరి పట్టణ పురపాలక సంఘం పరిధిలో శుక్రవారం రోజు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్య అతిథిగా విచ్చేయగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ.భాస్కర్ రావు, ఐఏఎస్ 24వ వార్డు దోబివాడ శివాలయం నందు మరియు 25వ వార్డు లోని బగాయత్ నందు పాత గోళాలలో ఉన్న పాత నీటిని ప్లాస్టిక్ డబ్బాలలో టైర్ల, గ్లాసులల్ల ఉన్న అన్ని మురికినీటిని పడవేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్






మాట్లాడుతూ...ఏ రోజు నీటిని ఆ రోజే వాడుకోవాలనీ కలుషితమైన నీటిని వాడడం వల్ల ప్రజలకు తీవ్ర అనారోగ్య పరిస్థితి ఏర్పడుతుందని. మురికి నీరు వల్ల దోమలు గుడ్లు పెట్టి సంతానం పెంచుకుంటాయని అలా జరగకుండా ఉండాలంటే మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల్లో ఎలాంటి చెత్త మురికినీరు లేకుండా చూసుకోవాలని లేకపోతే ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలను కరవడం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి ప్రభుత్వ డాక్టర్లు వైద్య బృందం ఇచ్చిన సలహాలను పాటించి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తమని తామే రక్షించుకోవాలని అన్నారు. స్వచ్ఛమైన నీరును వాడుకొని జ్వరాలు, దగ్గు, జలుబు రాకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియచేసారు. తదనంతరం పట్టణంలోని రైతు బజార్ ను సందర్శించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ కూడా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వదిలి కాటన్ (జూట్) బ్యాగ్స్ మాత్రమే వాడాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.చంద్ర ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీమతి చల్లగురుగుల కృష్ణవేణి రఘుబాబు, శ్రీమతి బెండె స్వరూప లాల్ రాజ్, యండి లయీక్ అహ్మద్, అదికారులు, నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో బూత్ లెవెల్

# ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకం : ఎంపీ చామల

**కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ చామల**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్స్ శిక్షణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. బలమైన



బూత్ – బలమైన కాంగ్రెస్ అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త, నాయకుడు సమన్వయంతో పనిచేసి రాబోయే రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతులలో బి.ఎల్.ఎ ట్రైనర్ కత్తి వెంకటస్వామి పాల్గొని ఏజెంట్లకు కావలసిన సాంకేతిక, క్షేత్రస్థాయి విధివిధానాలపై సమగ్రమైన శిక్షణ మరియు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ నెంబర్ చెవిటి వెంకన్న



యాదవ్ సూర్యాపేట డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య వీరితో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు , కౌన్సిలర్లు ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లు భారీ సంఖ్యలో పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఆలేరు పట్టణంలో కచ్చ కాల్వ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల, ఎంపీ చామల

**ఆలేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది...**

**భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత నిర్మాణం...**

**రూ.2 కోట్ల 60 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు...**

**కచ్చ కాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం...**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కచ్చ కాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. ఆలేరు పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న కచ్చ కాల్వను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత నిర్మాణంగా తీర్చిదిద్దేందుకు రూ.2 కోట్ల 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి శోభారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ....ఆలేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కచ్చ కాల్వ అసంపూర్తిగా ఉండటంతో వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు పారుదల సమస్యలు ఏర్పడుతున్నాయని, ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత ఆ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కచ్చ కాల్వ నిర్మాణం పూర్తయితే ఆలేరు పట్టణంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడి ప్రజలకు ఎంతో



ప్రయోజనం చేరనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# వెనక్కి తగ్గేదే లేదు!: అమెరికా కపట నీతిపై జైశంకర్ ఫైర్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12 :**
రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా అవలంభిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తీవ్రస్థాయిలో ఎండగట్టారు. ఫిన్లాండ్‌లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన సమయంలో ప్రపంచ చమురు మార్కెట్‌ను స్థిరీకరించడానికి, చమురు ధరలు పెరగకుండా నియంత్రించడానికి రష్యా చమురును కొనాల్సిందిగా స్వయంగా అమెరికాయే భారత్‌ను కోరిందని జైశంకర్ ఈ సందర్భంగా ఓ సంచలన విషయాన్ని వెల్లడించారు.భారత్ రష్యాకు అనుకూలంగా వ్యవహరిస్తోందంటూ ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు జైశంకర్ తనదైన శైలిలో గట్టి సమాధానమిచ్చారు. చమురు లభ్యత, ధర ఆధారంగా భారత్ నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధం మొదలైన కొత్తలో యూరప్ దేశాలన్నీ తమకు చమురు సరఫరా చేసే మిడిల్ ఈస్ట్ మార్కెట్ నుంచి చమురును భారీగా కొనుగోలు చేశాయని.. ఆ సమయంలో మార్కెట్ పరిస్థితుల కారణంగానే భారత్ రష్యా వైపు వెళ్లాల్సి వచ్చిందని గుర్తు చేశారు.అమెరికా తన అవసరాలకు తగినట్లుగా ఆంక్షలు విధించడం, మళ్లీ ఎత్తివేయడం వంటి ద్వంద్వ విధానాలపై జైశంకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు గతంలో మాపై భారీ సుంకాలు విధించిన అమెరికా.. ఆ తర్వాత మళ్లీ ఆంక్షలను ఎత్తివేసింది. ఇందులో ఎలాంటి గొప్ప సిద్ధాంతాలు లేవు. తమకు నచ్చినప్పుడు ఆంక్షలు పెట్టడం, నచ్చనప్పుడు తీసేయడం ఓ ఆటగా మారిపోయింది. ఇక్కడ ఎవరూ చిన్నపిల్లలు కారు.. ఈ ఆట ఎలా సాగుతుందో అందరికీ తెలుసు" అని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. ఇరాన్ యుద్ధం ప్రారంభమైన అనంతరం చమురు ధరలను అదుపులో ఉంచడానికి అమెరికా



ఈ ఆంక్షల నుంచి మినహాయింపులు ఇచ్చిందని.. కాబట్టి దీనికి నైతిక రంగులు పూయాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా ఆంక్షలతో సంబంధం లేకుండా భారత్ తన ఇంధన భద్రత, వాణిజ్య ప్రయోజనాల ఆధారంగానే రష్యా చమురును కొనుగోలు చేస్తోందని, భవిష్యత్తులోనూ కొనసాగిస్తుందని భారత పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. గత నెలలో జరిగిన ఓ మీడియా సమావేశంలో చమురు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతా శర్మ మాట్లాడుతూ.. "అమెరికా మినహాయింపులు ఇవ్వకముందు ఇచ్చినప్పుడు, ఆ గడువు ముగిసిన తర్వాత కూడా భారత్ రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. దేశ ఇంధన అవసరాలే మా మొదటి ప్రాధాన్యత అని సుజాతా శర్మ స్పష్టం చేశారు.ఇదే వేదికపై యూరప్ దేశాల నైతిక వైఖరిని కూడా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఏ యూరప్ దేశంపై కూడా భారతీయ ఆయుధాలతో దాడులు జరగలేదని.. కానీ భారత్‌పై దాడులు చేయడానికి యూరప్ ఆయుధాలు దశాబ్దాలుగా ఎలా ఉపయోగపడ్డాయో అందరికీ తెలుసని గుర్తు చేశారు. భారతీయులు ఎప్పుడూ యూరప్ భద్రతకు ముప్పు తీసుకురాలేదని.. కానీ యూరప్ మాత్రం భారత్‌పై దాడులు చేసే దేశాలకు ఆయుధాలు విక్రయిస్తూ వస్తోందని జైశంకర్ తన ఘాటైన కామెంట్లతో పాశ్చాత్య దేశాల కపట నీతిని అంతర్జాతీయ వేదికపై బట్టబయలు చేశారు.

# ఆలేరు పెద్దవాగు బ్రిడ్జి విస్తరణకై ఎంపీ, ఎమ్మెల్యేలకు డివైఎఫ్ఐ వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆలేరు** పెద్దవాగుపై ఉన్న శిథిలావస్థకు చేరిన ఇరుకు బ్రిడ్జి స్థానంలో తక్షణమే నూతన వెడల్పైన బ్రిడ్జిని నిర్మించి, నిధులు మంజూరు చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆలేరు పట్టణశాఖ కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య లకి ఈరోజు శుక్రవారం రోజు వినతి పత్రం అందజేశారు.

# నాగధర్ గ్రామంలో బాలిక మృతిపై బీఎస్పీ అధ్యక్షులు ఆవేదన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, నారాయణ ఖేడ్ :**
నారాయణఖేడ్ నిజాంపేట్ మండలం నాగధర్ గ్రామానికి చెందిన మేతరి గోపాల్ కుటుంబాన్ని అధ్యక్షులు అనుముల తుకారం పరామర్శించారు. 13 సంవత్సరాల బాలిక అనారోగ్యానికి గురై, సమయానికి సరైన వైద్య సేవలు అందక మృతి చెందిన ఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, బాలిక తీవ్ర అస్వస్థతకు గురైన సమయంలో అంబులెన్స్ సమయానికి అందుబాటులోకి రాకపోవడంతో కుటుంబ సభ్యులే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ కూడా సరైన వైద్యులు అందుబాటులో లేకపోవడం, తక్షణ చికిత్స అందకపోవడం వల్ల ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయిందని తెలిపారు. ఈ ఘటన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య వ్యవస్థలో ఉన్న లోపాలను బహిర్గతం చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా అనుముల తుకారం మాట్లాడుతూ, "పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులే చివరి ఆశ్రయం. అలాంటి ఆసుపత్రుల్లో వైద్యులు లేకపోవడం, అత్యవసర సేవలు అందుబాటులో లేకపోవడం, అంబులెన్స్ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం అత్యంత బాధాకరం. ఒక చిన్నారి ప్రాణం కోల్పోవడం వెనుక ఉన్న నిర్లక్ష్యంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన మదర్ డైరీ డైరెక్టర్.....

**వివాహ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు.....**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు శుక్రవారం రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. వివాహ దినోత్సవం పురస్కరించుకొని ఆలయంలోని సకల దేవతలను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలతో అష్టోత్తర పూజలు చేశారు. ఆలయం తరపున భాస్కర్ గౌడ్ వాణి దంపతులకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ప్రత్యేకంగా సత్కరించి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

హైదరాబాద్ పల్స్

# అతి త్వరలో యథావిధిగా సింగరేణి మెడికల్ బోర్డు : మంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
కార్మికులకు శుభవార్త.. సింగరేణిలో వివిధ కారణాలతో కొద్ది కాలంగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును అతి త్వరలో ప్రారంభించాల్సిందిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెడికల్ బోర్డు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, వివాదరహితంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి అభివృద్ధిపై ఇటీవల కోల్ బెల్ట్ ప్రాంత శాసన సభ్యులు, మంత్రులతో నిర్వహించిన సమావేశం సందర్భంగా మెడికల్ బోర్డు అంశాన్ని వారు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ అంశంపై కార్మికుల ఆందోళనలను వివరించారని చెప్పారు. ఆ సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, కార్మికుల ప్రయోజనాలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియ ద్వారా నిజంగా అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారి వారసులకు కారుణ్య నియామకాల రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, మధ్యవర్తిత్వం లేదా మోసాలకు తావులేకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం విషయంలో ప్రజా ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని, మెడికల్ బోర్డు ప్రక్రియపై పూర్తి విశ్వాసం ఉంచి యాజమాన్యానికి సహకరించాలని కార్మికులకు సూచించారు. ఇటీవల కాలం వరకు కారుణ్య నియామకాలు, డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 335 మంది వారసులకు మంచిర్యాలలో శనివారం (ఈ నెల 13వ తేదీ) జరిగే కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలియజేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణిలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మారుపేర్ల అంశం తమ దృష్టిలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నట్లు.. ఇందులో భాగంగానే ఈ అంశంపై న్యాయ పరమైన సలహా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిబంధనల మేరకు న్యాయ సలహా ప్రకారం సానుకూలంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ సింగరేణి అలాగే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణిలో 2,657 పోస్టులను భర్తీ చేశామన్నారు. వీటిలో 555 ఎక్సటర్నల్ పోస్టులు ఉండగా... 2,102 కారుణ్య నియామక ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీని కూడా ఆన్లైన్ పద్ధతిలో చేపట్టి వివాద రహితంగా అర్హులందరికీ ఉద్యోగాలు కల్పించామన్నారు. కారుణ్య నియామకాల కోసం ఉన్న గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచడం ద్వారా మరింత మంది అర్హులకు అవకాశం కల్పించామని తెలిపారు. ఇప్పటికే 200 మంది లబ్ధి పొందారని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది ఉద్యోగులకు భరోసా కల్పించేలా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. ఇదే కాకుండా బ్యాంకులతో సంప్రదింపులు జరిపి ఇటీవలే సింగరేణి ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ బీమా సదుపాయాన్ని కూడా కల్పించామన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా కార్మికులకు లాభాల వాటాను చెల్లించామని తెలియజేశారు. గత రెండేళ్లలో రూ.1500 కోట్లను లాభాల వాటా రూపేనా చెల్లించినట్లు వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ను చెల్లిస్తున్నామని, 2023-24లో ఒక్కొక్కరికీ రూ.5,000 చొప్పున, 2024-25లో రూ.5,500 చొప్పున లాభాల బోనస్ను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణిలో ప్రతీ ఉద్యోగికి అత్యాధునిక వైద్య సేవలు అందించే లక్ష్యంతో అన్ని ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణ చేసేలా చర్యలు తీసుకోవడమే కాకుండా గోదావరిఖని లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులు, వారి తల్లిదండ్రులు, డిపెండెంట్ పిల్లల వైద్య సేవల కోసం ఏటా రూ.300 కోట్లకు పైగా వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా సింగరేణి కార్మికుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసినట్లు పేర్కొన్నారు. అందువల్ల సింగరేణి కార్మికుల పట్ల తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, వారి సంక్షేమం, ఉద్యోగ భద్రత మరియు వారి కుటుంబాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా సింగరేణిని బహుముఖంగా విస్తరించేందుకు, కొత్త బొగ్గ బ్లాక్లు సాధించేందుకు తద్వారా ఉద్యోగుల వారసులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయన్నారు. ఒడిశా నైనీ బ్లాక్ అనుమతులతోపాటు బొగ్గు ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వంలో తీసుకున్న ప్రత్యేక చొరవను గుర్తుచేశారు. రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాల్లోనూ సింగరేణిని విస్తరించే దిశగా తాము ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అయితే పోటీ మార్కెట్లో సింగరేణి నిల దొక్కుకోవాలంటే ఉత్పత్తి, ఉత్పాదకత పెరగాలని, ఇందుకోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మాజీ ఎంపి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**

**యాదగిరిగుట్టలో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం....**

**దేశ నిర్మాణంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సౌభాగ్య రిసార్ట్లో భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్--2026 సమారోప కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ అలేటి మహేశ్వర్ రెడ్డి మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల పాత్ర, ప్రజాసేవలో పార్టీ బాధ్యతలపై నాయకులు, కార్యకర్తలకు సమగ్ర మార్గనిర్దేశనం చేశారు. దేశ నిర్మాణంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలంగా ఎదుగుతోందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ 4 నుండి 5 అసెంబ్లీ స్థానాలను గెలుచుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) జరిగితే బీజేపీ మరింత ఎక్కువ స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ శిక్షణా మహాభియాన్ ద్వారా పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, నాయకత్వ లక్షణాలు, సమాజ




సేవా దృక్పథంపై కార్యకర్తలకు అవగాహన కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనూరు వీరారెడ్డి, దూడల బిక్షం,పార్టీ జిల్లా, మండల, మోర్చా నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెటర్ కాటన్ 'మారి' సంస్థ ఆధ్వర్యంలో
# రైతులకు, గ్రామా ప్రజలకు అవగాహన....

**బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకై అవగాహన....**
**పంటలకు నిషేధిత పురుగు మందులు వాడొద్దని రైతులకు అవగాహన.....**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా?ప్రతినిధి :** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, నిషేధిత పురుగుమందుల వాడకాన్ని నివారించడానికి రైతులు మరియు గ్రామీణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బెటర్ కాటన్ 'మారి' సంస్థ ఆధ్వర్యంలో రాజపేట మండలంలోని జాల మరియు కొత్తజాల గ్రామాలలో ఈరోజు రైతులతో ర్యాలీ నిర్వహించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు హానికరమైన పురుగుమందుల (హెచ్‌హెచ్‌పి) నియంత్రణపై గ్రామస్థులకు, రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ?ఈ సందర్భంగా మారి సంస్థ జగదేవ్పూర్ మేనేజర్ రావుల రాజేందర్ మాట్లాడుతూ... గ్రామాల్లోని 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ కచ్చితంగా బడిలోనే ఉండాలని, వారిని ఎలాంటి పనులకు పంపించకూడదని పిలుపునిచ్చారు. విద్యాహక్కు ప్రతి బిడ్డ హక్కని, బాల్యాన్ని పనుల రూపంలో దూరం చేయవద్దని గ్రామస్తులను కోరారు. అదే విధంగా ?వ్యవసాయంలో విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలపై రైతులను హెచ్చరిస్తూ, కేంద్ర ప్రభుత్వం నిషేధించిన ప్రమాదకరమైన కెమికల్స్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ముఖ్యంగా మోనోక్రోటోఫాస్,? పారాక్విట్, క్లోరిపైరిఫాస్,? గ్లైఫోసేట్,?గ్లూఫోసినేట్ అమ్మోనియం ?లాంటి హానికరమైన పురుగుమందులు మరియు కలుపు నివారణ మందులను వాడటం వల్ల భూమి సారం తగ్గడమే కాకుండా, మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరించారు. ప్రకృతిని, పర్యావరణాన్ని, సహజ వనరులను కాపాడుకుంటూ సేంద్రీయ, సురక్షిత వ్యవసాయ పద్ధతుల వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారి సంస్థ జగదేవ్ పూర్ మేనేజర్ రాజేందర్ మరియు ఫీల్డ్ ఫెసిలియేటర్లు కర్ణాకర్, రమేష్‌లతో పాటు గ్రామ రైతులు, మహిళలు మరియు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో గాయత్రి హోమం

**పూజా కార్యక్రమాలను నిర్వహించిన పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భూర్గంపహాడ్ శిశు మందిర్ పాఠశాలలో వేసవి సెలవులు తర్వాత పాఠశాలను తిరిగి తెరిచి, కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించే సందర్భంగా, మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి అనంతరం గాయత్రి హోమం నిర్వహించారు. విద్యార్థుల విద్యాభ్యాసం, విజయవంతంగా కొనసాగాలని, జ్ఞానదాయిని శ్రీ సరస్వతీ మాత ఆశీస్సులు లభించాలని, ఆకాంక్షిస్తూ పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా 12-06-2026, శుక్రవారం ఉదయం 9:00 గంటలకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన, గాయత్రీ హోమం, శ్రీ సరస్వతీ మాత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం ను, గాయత్రి హోమంను పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, భవానీ దంపతులచే, పురోహితులు ఓరుగంటి సురేష్ కుమార్ వేద మంత్రాల నడుమ నిర్వహించారు. పాఠశాలకు, పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు, కమిటీ వారికి, ఆచార్య బృందం కు, అందరికీ మంచి జరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ను నిర్వహించాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిగవల్లి రాజేశ్వరరావు (ఐటీసీ రిటైర్డ్ ఎంప్లాయీ), పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, వై. వెంకటేశ్వర్లు (బియంయస్), యలగల కామేశ్వరరావు, పాఠశాల కోశాధికారి పొదిలి హిమవంతు, గోవర్ధన్, ప్రమీల, ఓరుగంటి సురేష్ కుమార్, తాయారమ్మ, ప్రధాన ఆచార్యులు, ఆచార్య బృందం, అలాగే తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ బియ్యం పంపిణీ....

**సర్పంచ్ పులి రాజు స్వతహాగా మూడు వేల నగదు అందజేత...**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన పండుగ సత్యనారాయణ ఇటీవల మరణించగా శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బీర్ల అనిత పంపిన 50 కిలోల బియ్యాన్ని, సర్పంచ్ పులి రాజు స్వతహాగా మూడు వేల రూపాయల నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, నమిల గ్రామ సర్పంచి పులి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, వార్డు సభ్యులు కొలిపాక మల్లేష్, జట్ట సిద్ధులు, రాపోలు భాస్కర్ రెడ్డి, భరత్ రెడ్డి, గడ్డం కృష్ణ తదితరులున్నారు.

# ఎస్ఐఆర్ పై బిజెపి అవగాహన సమావేశం....

**బూత్ అధ్యక్షులకు శిక్షణ సమావేశం...**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై ప్రత్యేక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మండల కన్వీనర్ దాచేపల్లి శ్రీనివాస్ ఎస్ఐఆర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండడం కొరకు బిఎల్ఎ 2 లకు, బూత్ అధ్యక్షులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసి దాచేపల్లి రాజు, మాజి మండల అధ్యక్షులు కాయితీ బాల్ రెడ్డి, గాండ్ల నర్సింగ రావు, మెండు భగవాన్ రెడ్డి, కుమ్మరి లక్ష్మణ్, బూర్గు శేకర్ రెడ్డి, సాధనబోయిన శెంకర్, చిగుల్ల బీరయ్య, కొత్తకొండ ప్రసాద్, సంగెమ్ వేణుగోపాల్, బీమనపల్లి రమేశ్, బూరెళ్ల శ్రీనివాస్, అమర్నాథ్ శ్రీనివాస్, కోనేటి సాయిరాం, భూక్యా అరుణ్, ఎల్లంల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రామచంద్రపురంలో తీవ్ర విద్యుత్ కోతలు.. ప్రజల్లో ఆగ్రహం

**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం పట్టణంలో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్ర విద్యుత్ కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుండటంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి గాలి వీచినా, తేలికపాటి వర్షం పడినా విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మెట్రోపాలిటన్ ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న రామచంద్రపురం పట్టణంలో ఇలాంటి సమస్యలు తలెత్తడం ఆశ్చర్యకరమని వారు అంటున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పటాన్‌చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్ టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ పటాన్‌చెరు డివిజనల్ ఇంజనీర్ భాస్కర్‌ను కలిసి సమస్య పై వినతిపత్రం అందజేశారు. ఆర్.సీ పురం, భారతీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉన్నాయని ఆయన వివరించారు. ప్రజలు నెలకు కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులు చెల్లించడంతో పాటు డెవలప్మెంట్ చార్జీలు, ఇతర చార్జీలు కూడా భరిస్తున్నప్పటికీ, సరైన సేవలు అందడం లేదని విమర్శించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థ 30 ఏళ్ల నాటి పాత విధానంలోనే కొనసాగుతుండటం వల్లే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. ఆధునికీకరణ లోపం కారణంగా తరచూ విద్యుత్ అంతరాయాలు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, రామచంద్రపురం పట్టణంలో విద్యుత్ వ్యవస్థను ఆధునికీకరించి నిరంతర



సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

# సంగారెడ్డి జిల్లాలో ఆర్.టి.ఐ చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని వినతి పత్రం

**ప్రతి మండలంలో, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ కార్యాలయాల్లో పి ఐ ఓ - ఏపీఐఓ వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి**

**సమాచార కేంద్రాలు ఏర్పాటు చేసి ఆర్.టి.ఐ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరికలు**

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12 :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన సమగ్ర కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కలసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కమిటీ నాయకత్వంలో ఉన్న నేషనల్ ఛైర్మన్ మరియు వ్యవస్థాపకులు డాక్టర్ చంటి ముదిరాజ్ సారయ్యే ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ప్రభుత్వ సేవలలో ట్రాన్స్పరెన్సీ పెంపొందించేందుకు, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సక్రమంగా అందించేందుకు సాధికార చర్యలు తీసుకోవాలని వినతి పెట్టారు.కార్యక్రమంలో సంఘటితంగా పెట్టిన ముఖ్య అభ్యర్థనలు:ప్రతి మండల కార్యాలయంతో పాటుగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర కార్యాలయాల్లో ( పి ఐ ఓ ) మరియు ( ఏపీఐఓ ) యొక్క పేర్లు, పూర్తి చిరునామాలు మరియు ఫోన్ నంబర్లు స్పష్టంగా వెల్లడించి, సులభంగా అందుబాటులో ఉంచాల్సినదిగా కోరారు. ప్రతి సంస్థలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేసి ఆర్.టి.ఐ అప్లికేషన్లు దరఖాస్తు చేయగలిగే విధంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఆర్.టి.ఐ పట్ల సామాన్య ప్రజలో అవగాహన పెంపొందించేందుకు మండల స్థాయిలో క్యాంప్‌లు, సమావేశాలు, సమాచారామృతం నిర్వహించి ప్రజలలో హక్కుల గురించి అవగాహన కల్పించాలని అభ్యర్థించారు. ఆర్ టీ ఐ దరఖాస్తు చేసిన ప్రతి పౌరుడికి సంబంధించిన సమాచారాన్ని నిర్దిష్ట వ్యవధిలో సరైన, సమగ్ర రూపంలో అందించాలని, అవసరమైతే శిక్షణ కల్పించి అధికార వైఖరులు స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంప్రదింపుల సమాచారాన్ని ఆన్‌లైన్ వెబ్‌సైట్ లేదా స్థానిక బోర్డ్‌లలో పబ్లిక్ గా ప్రచురించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల వివరాలు:
సంగారెడ్డి జిల్లా కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ భారతకవి కనకాంబరం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సర్దార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మురళీధర్, జిల్లా సెక్రటరీ బండి పురుషోత్తం, జిల్లా సెక్రటరీ మొహమ్మద్ షాదుల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి స్ రాములు ఇతర కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు కలిపి కలెక్టర్తో నిర్వహించిన సంభాషణలో ప్రజాస్వామ్య న్యాయసూత్రం ప్రకారం పారదర్శకత పెంపొందించడం అత్యవసరమని వ్యాఖ్యానించారు.

జిల్లా పరిపాలనా మరియు రవాణా పరమైన చోటు చొరవ:
కమిటీ సభ్యులు సూచించినట్లుగా పి ఐ ఓ మరియు ఏపీ ఏపీఐఓ ల ఫోన్ నంబర్లను, కార్యాలయ సమయాల వివరాలను మరియు దరఖాస్తు విధానాలను ప్రతి కార్యాలయములో స్టిక్కర్లు, బ్యానర్లు ద్వారా ప్రకటించాలని మరియు ఆ సమాచారాన్ని జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లోనూ ప్రస్తావించాలని కోరారు. ఇది ప్రజలకు సులభంగా సమాచారం పొందగలిగే మార్గాన్ని అందించబోతుంది అని వారు చెప్పారు.

పరిశీలన మరియు ఆశావాదం:
కమిటీ స్థానిక ప్రజల కనీస హక్కులను బలోపేతం చేయడంలో కలెక్టర్ ఆఫీసు ద్వారా తక్షణ చర్యలు తీసుకుంటే మంచిదని కమిటీ భావిస్తోంది. స్థానిక ప్రజలంతా సమాచార హక్కు చట్టం గురించి సమాచారం పొందగలిగితే ప్రభుత్వ సేవలపై విశ్వసనీయత పెరుగుతుందని, అవినీతిని తగ్గించగలదని కమిటీ సభ్యులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిఎస్ మూర్తి దేవమణి దంపతులు

**శ్రీ స్వామి వారి పుష్కర బ్రహ్మోత్సవాలకు రూ,1,50,000/సమర్పించిన జిఎస్ మూర్తి కుటుంబ సభ్యులు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామంలో కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ వాసులు ఆలయ శాశ్వత దాతలు గుల్లపల్లి సదానందమూర్తి సతీ సమేతంగా శ్రీ స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వైస్ చైర్మన్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాచకొండ స్వామి ఆలయ దాతలు సదానందమూర్తి దేవమణి దంపతులకు శ్రీ స్వామి వారి పుష్కర బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు శ్రీ స్వామి వారి పుష్కర బ్రహ్మోత్సవాలకు వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి రూ, 1,50,000/ ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్కును ఆలయంలో శ్రీ స్వామివారికి సమర్పణ చేసి అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాచకొండ స్వామికి అందజేశారు ఈ సందర్భంగా సదానందమూర్తి దేవమని పుణ్య దంపతులను ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు వారిని శ్రీ స్వామివారి శేష వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు




# ఓల్డ్ బోయిన్‌పల్లి వార్డు కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

**మున్సిపల్ అధికారులతో సమన్వయం మరియు దిశా నిర్దేశం**

**ఓల్డ్ బోయిన్పల్లి, జూన్ 12,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్పల్లి వార్డ్ ఆఫీసులో డి.సి డాకు నాయక్,మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దాం నరసింహ యాదవ్ మరియు అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ లోని కాలనీల అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గాన్ని మూడు భాగాలుగా చేసి అభివృద్ధికి ఆటంకం కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ఇక్కడ ఉన్న ప్రాంతాలను మల్కాజ్గిరి జోన్లో కలపడం వల్ల అధికారులకు సమన్వయ లోపం జరిగి పనుల్లో ఇబ్బంది జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వివరించారు. కోయబస్తీలో వాటర్ బోరు పనిచేయక ఇబ్బంది పడుతున్నామని అలాగే విటల్ ఎంక్లేవ్ లో డ్రైనేజ్ సమస్య, హస్మత్ పేట్ స్మశాన వాటిక అభివృద్ధి మరియు అనేక ప్రాంతాల్లో వీధిలైట్లు,వాటర్ పైప్లైన్లు, పారిశుధ్య ఇబ్బందులు మరియు నీటి కలిషితం వంటి ఇబ్బందులు అనేక సమస్యలను అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సత్వరమే వారు అందించిన సమస్యలను తీర్చాలని లేని ఎడల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి అయినా వెనుకాడను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ డీసీ డాకునాయక్, ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ సౌందర్య, వరుణదేవ్, సానిటేషన్ డి.ఈ సందీప్, వాటర్ వర్క్స్ జీఎం సునీల్, డీజీఎం కృష్ణమాచారి, మేనేజర్ నవీన్, టీపీస్ కుర్మయ్య, ఆర్.ఐ నాగమణి, సర్వేయర్ అనిత, నాయకులు గజ్జెల నగేష్, ఫతేనగర్ మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్, డివిజన్ సెక్రటరీ హరినాథ్, నరేందర్ గౌడ్, బల్వంత్ రెడ్డి,కర్రె లావణ్య, కర్రె జంగయ్య, మక్కల నర్సింగరావు, సయ్యాద్ ఇజాజ్, మహిళా అధ్యక్షురాలు లలిత, వివిధ కాలనీల అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. డివిజన్ సెక్రటరీ హరినాథ్,మాజీ కౌన్సిలర్ మక్కలనర్సింగరావు, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ జి నరేందర్ గౌడ్, బోయినపల్లి రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మెన్ మక్కాల సత్యనారయణ, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, సిహెచ్.పోచయ్య, బలవంత రెడ్డి, బల్రాజు, కుమ్మరి బాలరాజ్, ఐలేష్ పిట్ల రాజు, మట్టి శ్రీనివాస్, రాజు గౌడ్ , మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్ మహిళా నాయకులు ఉదయ్ రాణి, సరోజ,లావణ్య, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..



# శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి హాజరైన : ఇంజ మహేష్ మాదిగ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం కల్వపల్లి గ్రామంలో ఇంజ యాదిలక్ష్మి - బలరాం తన స్వాగృహంలో శ్రీ రేణుక ఎల్లమ్మ - జమదగ్ని మునిరాజ్ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా కల్వపల్లి గ్రామ సర్పంచ్ ఇంజ లక్ష్మి, ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇంజ నరేష్, రియల్టర్ ఇంజ లింగం గ్రామ ప్రజలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు

# సెర్ప్ మెగ్నరెగ్స్ సిబ్బందికి హెల్త్ క్యాంప్ వైద్య పరీక్షలు

**పాల్గొన్న హెల్త్ క్యాంపును జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎమ్ .విద్యాచందన**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ఐఏఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న సెర్ప్ , మెగ్నరెగ్స్ సిబ్బందికి ఎరిక్సన్ ఇన్సూరెన్స్ టి ఏ పి ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు సౌజన్యంతో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపును జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎమ్. విద్యాచందన పరిశీలించి, సెర్ప్, మెగ్నరెగ్స్ లలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ 40 సంవత్సరాలు పైబడిన వారే కావడం వలన ఇటువంటి హెల్త్ క్యాంపులు వారికి ఎంతగానో ఉపయోగపడతాయని, దైనందిన పని ఒత్తిడిలో సిబ్బందికి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి సంవత్సరం ఇటువంటి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. ఈ యొక్క హెల్త్ క్యాంపు నందు 106 మంది సెర్ప్ సిబ్బంది 96 మంది ఈజీఎస్డ ఇతర శాఖల సిబ్బంది మొత్తం 202 మందికి ఈ క్రింది వైద్య పరీక్షలు నిర్వహించారు. 1) బిపి,2) షుగర్, 3) క్యాల్షియం టెస్ట్, 4) కొలెస్ట్రాల్ టెస్ట్, 5) లిపిడ్ ప్రొఫైల్7) 2 డీ ఎకో కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించారు. 6) ఈసీజీ ,ఈ హెల్త్ క్యాంపులను యశోద హాస్పిటల్, మలక్ పేట్, హైదరాబాద్ పాత్ కైండ్ (పాథకైండ్ లాబోరేటరీస్ హైదరబాద్ శరత్ మాక్స్ విజన్ వరంగల్ వారి సహకారంతో ఎరిక్సన్ ఇన్సూరెన్స్ టీపీఏ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపు నందు మొత్తం 202 మంది ఉద్యోగులు హాజరై పరీక్షలు చేయించుకోవడమైనది.

# బాలికపై దారుణ ఘటనపై ఆగ్రహ జ్వాలలు

**నిందితుడికి కఠిన శిక్ష విధించాలని రజక సంఘం నిరసన**



**హైదరాబాద్ పల్స్, జూన్ 12, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటనకు నిరసనగా డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన సంఘ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బాధిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రజక సంఘ మండల అధ్యక్షుడు కొలిపాక విజయ్ మాట్లాడుతూ చిన్నారిపై జరిగిన అమానుష ఘటన సమాజాన్ని కలచివేసిందన్నారు. బాధితురాలు ప్రస్తుతం తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆమెకు న్యాయం చేయాలని కోరారు. మహిళలు, చిన్నారులపై పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, నిందితుడిపై వేగవంతమైన విచారణ నిర్వహించి చట్టపరంగా అత్యంత కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. నిరసన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, రజక సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# యాదవ పశుపోషకులపై దాడి ఆరోపణలు కలవరపరుస్తున్నాయి

**నిజానిజాలు తేల్చి బాధితులకు న్యాయం చేయాలి**

**భారత యాదవ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దాసరి నాని యాదవ్**

**హైదరాబాద్ పల్స్, జూన్ 12, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం ఈదుమూడి గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన పశుపోషకులపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని భారత యాదవ సమితి కోరింది. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి, సామరస్య వాతావరణానికి భంగం కలిగించే ఇటువంటి సంఘటనలను తీవ్రంగా పరిగణించాలని సంఘం పేర్కొంది. ఈ సందర్భంగా భారత యాదవ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దాసరి నాని యాదవ్ మాట్లాడుతూ, పశుపోషణను జీవనాధారంగా చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్న యాదవులపై దాడులు జరిగినట్లు ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ ఘటనలో బాధితులు న్యాయం కోసం ఎదురు చూస్తున్నారని, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని



వాస్తవాలను వెలికితీయాలని కోరారు. ఘటనకు సంబంధించి ఎటువంటి పక్షపాతం లేకుండా విచారణ నిర్వహించి బాధ్యులెవరో గుర్తించాలని, చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించి, భయభ్రాంతులు లేకుండా జీవించే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సామాజిక వర్గాల మధ్య విభేదాలు సృష్టించే చర్యలు సమాజానికి మేలు చేయవని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవించాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈదుమూడి ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని భారత యాదవ సమితి తరఫున దాసరి నాని యాదవ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ ఆశయాలకు అండగా.. సమాజ సేవలో ముందంజలో డాక్టర్ వివేక్

**జన్మదిన వేడుకల సందర్భంగా ఆలయ దర్శనం, అంబేద్కర్ భవనానికి విరాళం**

**హైదరాబాద్ పల్స్, జూన్ 12, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడాయి. జన్మదినాన్ని సామాజిక చైతన్యానికి, సేవా కార్యక్రమాలకు వేదికగా మలచిన డాక్టర్ వివేక్ మరోసారి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా కురవి మండల కేంద్రంలోని ప్రసిద్ధ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, యువత అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం కురవి మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరుకున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని సందర్శించి, దాని పునర్నిర్మాణం కోసం రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "నాకు జన్మనిచ్చింది నా తల్లిదండ్రులే అయినా, జీవితానికి దిశానిర్దేశం చేసి, ఆత్మగౌరవంతో బతికే హక్కును నేర్పింది మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్" అని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. తదుపరి మహబూబాబాద్ పట్టణంలోని ఆర్‌సీ ఫంక్షన్ హాల్‌లో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సాయికుమార్, సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన నాయకుడు యళ్ళ మురళీధర్ రెడ్డి సహా పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల నుంచి జాతీయ స్థాయి నాయకత్వం వరకు డాక్టర్ వివేక్ సాగించిన ప్రస్థానం యువతకు ఆదర్శమని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, యువజన సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న



కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం అభిమానులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన యువత, విద్యార్థులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ వివేక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు, యువత మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఎకో-టూరిజం రంగంలో పెరుగుతున్న అవకాశాలపై అవగాహన కార్యక్రమం





**శేరిలింగంపల్లి, జూన్ 12, హైదరాబాద్ పల్స్ న్యూస్:**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' ఉత్సవాల్లో భాగంగా, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కి చెందిన ఎకో-టూరిజం విభాగం, తమ ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ "డెక్కన్ వుడ్స్ ఒ ట్రయల్స్" ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎన్.ఐ.టి.హెచ్.ఎం సంస్థలో హాస్పిటాలిటీ శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ఒక ప్రత్యేక సంభాషణ కార్యక్రమాన్ని నిర్వహించింది. నిర్మాణ్ ఆర్గనైజేషన్ సహకారంతో జూన్ 8 నుండి 22 వరకు జరిగే ఈ 15 రోజుల శిక్షణా కార్యక్రమంలో తెలంగాణలోని నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, ములుగు, వికారాబాద్ మరియు వరంగల్ జిల్లాలకు చెందిన 32 మంది గిరిజన, వెనుకబడిన మరియు నిరుద్యోగ యువతీ యువకులు వంట, ఫ్రంట్ ఆఫీస్, హౌస్ కీపింగ్, మరియు ఫుడ్ ఒ బెవరేజ్ సర్వీస్ విభాగాలలో వృత్తిపరమైన నైపుణ్యాలను నేర్చుకుంటున్నారు. కార్యక్రమ ప్రారంభంలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ కె. శిరీష స్వాగతోపన్యాసం చేయగా, నిర్మాణ్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి పి. అనురాధ గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.ఐ.టి.హెచ్.ఎం డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ.. హాస్పిటాలిటీ రంగంలో అపారమైన కెరీర్ అవకాశాలు ఉన్నాయని, ఈ శిక్షణ ద్వారా అభ్యర్థులకు ప్రాక్టికల్ నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు గెస్ట్ రిలేషన్స్‌లో సరైన శిక్షణ లభిస్తుందని, ఇది వారు హోటళ్లు మరియు పర్యాటక రంగంలో ఉద్యోగాలు సాధించడానికి ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఎకో-టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్. రంజిత్ రంజిత్ నాయక్, ఐ ఎఫ్ ఎస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఎకో-టూరిజం రంగంలో పెరుగుతున్న అవకాశాలను మరియు పర్యాటకులకు పర్యావరణ వ్యవస్థలపై అవగాహన కల్పించడంలో శిక్షణ పొందిన 'నేచరలిస్ట్‌ల' కీలక పాత్రను హైలైట్ చేశారు. హాస్పిటాలిటీ, ట్రెక్కింగ్, మరియు డెస్టినేషన్ మేనేజ్‌మెంట్‌లో స్థానిక గిరిజన యువతకు ఉపాధి కల్పించడమే తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ లక్ష్యమని, దీనివల్ల స్థిరమైన జీవనోపాధి లభించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీ.జి.ఎఫ్.డి.సి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాసరావు, ప్రాజెక్ట్స్ మేనేజర్ కె. సుమన్, హెడ్ నేచరలిస్ట్ ఎం. అఖిల్, ఎన్.ఐ.టి.హెచ్.ఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ మిచెల్ జె. ఫ్రాన్సిస్, డీన్ డాక్టర్ నీరజ్ గోహిల్, డా. ఎన్. యాదగిరి మరియు అసిస్టెంట్. ప్రొఫెసర్ పాయల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# యుద్ధం వేళ.. భారత్ కు వరల్డ్ బ్యాంక్ గుడ్ న్యూస్..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12 :**
ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కారణంగా ప్రపంచ దేశాలు సంక్షోభంలోకి కూరుకుపోయాయి. ఇరాన్- అమెరికా యుద్ధం కారణంగా ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దాంతో చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోయి ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నాయి. పేద, మధ్యతరగతి దేశాలతోపాటుగా అభివృద్ధి చెందిన.. అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా తీవ్ర సంక్షోభంలో మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో భారత్ కు ప్రపంచ బ్యాంక్ గుడ్ న్యూస్ తెలిపింది.ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని వరల్డ్ బ్యాంక్ పేర్కొంది. మధ్యప్రాచ్య సంక్షోభం ఉన్నా ఈ వృద్ధి కొనసాగుతోందని తెలిపింది. ఈమేరకు ప్రపంచ బ్యాంక్ భారత వృద్ధి అంచనాలను తాజాగా పెంచింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మాత్రం తగ్గించింది.ప్రపంచ బ్యాంక్ 'గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్' నివేదికను విడుదల చేసింది. 2026 నాటికి భారత వృద్ధి రేటును 6.6 శాతానికి పెంచింది. జనవరిలో ఇది 6.5 శాతంగా ఉన్న అంచనాను సవరించింది. 2027 నాటికి వృద్ధిని 7.2 శాతంగా అంచనా వేసింది. గతంలో ఇది 6.6 శాతంగా మాత్రమే పేర్కొంది.దేశీయ డిమాండ్ బలంగా ఉండటమే ఈ వృద్ధికి కారణం. ప్రపంచ బ్యాంక్ డిప్యూటీ చీఫ్ ఎకనామిస్ట్ అయాన్ కోస్ చెప్పారు. మధ్యప్రాచ్య సంక్షోభ ప్రభావాన్ని ఇది అధిగమిస్తోందని వివరించారు. భారత్ అద్భుతమైన ఆర్థిక క్రమశిక్షణను చూపిస్తోందని ఆయన అన్నారు.

ప్రపంచం, ప్రాంతీయ ఆర్థిక పరిస్థితులు

గ్లోబల్ వృద్ధి 2026లో 2.5 శాతానికి పడిపోయే అవకాశం ఉంది. 2025లో ఇది 2.9 శాతంగా నమోదు కావచ్చు. కోవిడ్-19 తర్వాత ఇదే కనిష్ట స్థాయి. ఇంధన ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి తెస్తోంది. దక్షిణ ఆసియా వేగంగా వృద్ధి చెందే ప్రాంతంగా ఉంటుంది. అయితే 2026లో వృద్ధి 6.3




శాతానికి తగ్గవచ్చు. 2025లో ఇది 7 శాతంగా నమోదై ఉంది. ఇంధన ధరల పెనుభారం వల్ల ఈ తగ్గుదల రావచ్చు. కొన్ని సవాళ్లు ఉన్నా భారత ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయి. అవసరమైన విధానాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది. 2027లో దక్షిణ ఆసియా వృద్ధి 6.9 శాతానికి చేరుకోవచ్చు. 2028లో భారత్ వృద్ధి రేటు 7 శాతం ఉంటుందని అంచనా.

# బిర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 బస్తాలు సిమెంటు పంపిణీ...




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామనికి చెందిన మొగిలిపాక ఉప్పలమ్మ కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు బిర్ల ఐలయ్య సతీమణి బిర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత 50 బస్తాలు సిమెంటును రామాజీపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాజీపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్దులు, మాజీ ఉప సర్పంచ్ మొగిలిపాక శంకర్, మొగిలిపాక నరసింహులు, కోల మల్లేష్ గౌడ్, గంధమల్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకచక్యంగా కేసు ఛేదించిన హద్నూర్ పోలీసులకు ఎస్పీ ప్రశంసలు, రివార్డులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, జహీరాబాద్ :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నమోదైన స్నాచింగ్ కేసును కేవలం నాలుగు రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు దోచుకున్న ఆస్తిని స్వాధీనం చేసుకున్న హద్నూర్ పోలీసు బృందాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి వేగవంతంగా నిందితుడిని పట్టుకున్న పోలీసు సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ రివార్డు అందజేశారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ విషయంలో పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించిన ఎస్పీ, ఇదే అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని కోరారు.

## రాజపేట మండలంలో

# తక్కువ వరి పంట సేద్యం నమోదు...

**రెండున్నర లక్షల బస్తాల ధాన్యం పండొచ్చునని వ్యవసాయ శాఖ అధికారుల నివేదికలు....**

**ఐదు లక్షల పైన ధాన్యం ఇప్పటికే రైతుల నుండి కొనుగోలు....**

**తప్పుడు లెక్కలు రైతులకు తిప్పలు......**

**అప్పుడు రైతులు ఎరువుల కోసం తిప్పలు.....**

**ఇప్పుడు రైతులు ధాన్యం అమ్మేందుకు తిప్పలు.....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** వ్యవసాయ శాఖ అధికారుల పుణ్యమా అంటూ సేద్యం చేసినప్పటి నుండి మొదలుకొని ఆరు కాలము శ్రమించి పండించిన ధాన్యం పంట విక్రయించే వరకు రాజపేట మండలంలోని రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. పంటల సేద్యం నమోదు విషయంలో అనేక తప్పులు జరగడంతో అక్కడి నుండి రైతుల కష్టాలు మొదలయ్యాయి. దీంతో ఎరువుల కోసం ఇతర రైతుల పేరున స్లాట్ బుక్ చేసుకొని రైతులు ఎరువులు కొనుక్కున్నారు. సేద్యం చేసిన పంటల పరిస్థితిని వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించకపోవడంతో పెట్టుబడి ఎక్కువ ఖర్చు చేసి పంటలను పండించుకున్నారు. అనేక ఇబ్బందులను ఎదుర్కొని పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు మరింత కష్టాలు ఎదుర్కొన్నారు. వరికి బదులు పత్తి ఇతర పంటలు సేద్యం చేసినట్లు వ్యవసాయ అధికారులు పంటల నమోదు చేయడంతో విక్రయించిన ధాన్యం కు బిల్లులు రాలేదు. నెల రోజులు కావస్తున్న రైతుల ధాన్యం డబ్బులు రాకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగుతూ బిల్లుల కోసం కన్నీరు పెట్టుకున్నారు. తప్పుడు పంటల సేద్యం కారణంగా పండించిన పంట బిల్లుల కోసం రైతులు చేతులెత్తి దండం పెడుతున్నారు. కేవలం వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నదాతలు ఆగ్రహంతో బాధ పడుతున్నారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖ అధికారులు చేసిన తక్కువ వరి పంట సేద్యం నమోదు కారణంగా ఐకెపి కేంద్రాల నిర్వహకులు ఎక్కువ ధాన్యం బస్తాలు రావడంతో తిప్పలు పడుతున్నారు. రెండున్నర లక్షల బస్తాల ధాన్యం పంట పండొచ్చినని వ్యవసాయ శాఖ అధికారుల నివేదికలు తెలుపుతుండగా అందుకు రెట్టింపుగా ఐదు లక్షల పైన ధాన్యం ఇప్పటికే రైతుల నుండి కొనుగోలు అయింది. రైతులతో పాటు వివిధ శాఖల అధికారులను ఇబ్బందులకు గురిచేసిన రాజపేట మండల వ్యవసాయ శాఖ సిబ్బంది పట్ల జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# రాజపేట పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**అన్ని గ్రామాలలో ప్రవేశ రోడ్ల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**ఎస్ఐ లింగారెడ్డి సిబ్బంది నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ ఆకాంక్ష యాదవ్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ శుక్రవారం రాజపేట మండలంలో ఆకస్మిక సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి పరిసరాలను గమనించి ఎస్ఐ లింగారెడ్డి సిబ్బందిని అభినందించారు. కేసుల వివరాలు ఎస్ఐ ద్వారా అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు ఇచ్చారు. సీసీ కెమెరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలలో మండలం ప్రవేశ రోడ్ల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణ పూర్తిగా తగ్గుతుందని, ఒకవేళ నేరాలు, చోరీలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినప్పటికీ సీసీ కెమెరాల ద్వారా వెంటనే అట్టి కేసులను చేదించవచ్చునని చెప్పారు. పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగారెడ్డి తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు తీగలు అల్లుకొని చెట్టుకు మంటలు...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం సింగారం గ్రామంలో శుక్రవారం రాత్రి తీవ్రమైన ఈదురు గాలుల వల్ల విద్యుత్తు తీగల అల్లుకొని వేప చెట్టుకు మంటలు వ్యాప్తి చెందాయి. గ్రామంలో 11 కెవి విద్యుత్ వైర్లు అల్లుకోవడంతో పాటు చెట్టు కొమ్మలకు ఆనుకోవడంతో కొద్ది సమయం వరకు మంటలు వ్యాప్తి చెందాయి. ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రమాదం మరింత పెద్దది కాకుండా కరెంటు సరఫరా నిలిపివేయాలని విద్యుత్తు అధికారులను కోరినప్పటికీ స్పందించకపోవడం పట్ల గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేసారు.

# బుల్లెట్ ట్రైన్ కోసం ప్రధానికి పోస్ట్ కార్డులు పంపిన మహిళలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, జహీరాబాద్ :**
జహీరాబాద్ మీదుగా బుల్లెట్ ట్రైన్ నడిపించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కౌన్సిలర్ నామ స్రవంతి రవి కిరణ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ ప్రాంత మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పోస్ట్ కార్డుల ద్వారా ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ ప్రజలు పేరిట పంపిన ఈ లేఖల్లో తమ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని కోరారు. అత్యధిక రోజులు ప్రధానమంత్రిగా దేశానికి సేవలందిస్తున్న నరేంద్ర మోదీకి ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ, తమ అభ్యర్థనను ఈ పోస్ట్ కార్డుల ద్వారా తెలియజేశారు. గతంలో హైదరాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రధాని స్వయంగా జహీరాబాద్‌ను ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రస్తావించిన విషయాన్ని ప్రజలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొదట బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని జహీరాబాద్ మీదుగా ప్రతిపాదించినప్పటికీ, ఆ తర్వాత డీపీఆర్‌ను మార్చి వికారాబాద్ మీదుగా మళ్లించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం వేలాది ఎకరాల వ్యవసాయ భూములను రైతులు త్యాగం చేశారని లేఖలో పేర్కొన్నారు. రైతుల త్యాగాలను, జహీరాబాద్ ప్రాంత పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని, బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదనపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. మార్చిన డీపీఆర్‌ను రద్దు చేసి, తిరిగి జహీరాబాద్ మీదుగానే బుల్లెట్ ట్రైన్ నడిపించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం రైతుల ప్రయోజనాలే కాకుండా, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన రవాణా సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉందని వారు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. మహిళలందరూ కలిసి పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి వెళ్లి స్పీడ్ పోస్ట్ ద్వారా లేఖలను ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయానికి పంపారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మ్యాడం సుధా, బిజ్జల కవిత, చింతా రేఖ, అర్థం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# దేశా ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన దేశానికే ఎన్నో ప్రగతి బాటలు

**హైదరాబాద్ మేధావుల సదస్సులో కేంద్ర మంత్రి వెల్లడి**

**పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్**

**కంటోన్మెంట్, జూన్ 12,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో దేశంలో ఎన్నో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను పరిష్కరించి చారిత్రాత్మక నిర్ణయాలను అమలు చేసిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన మేధావుల సదస్సు శుక్రవారం బోయిన్పల్లిలోని గాయత్రి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన బీజేపీ పార్టీ నేతలు దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పలు చట్టపరమైన, పరిపాలనా సంస్కరణలు తీసుకువచ్చినట్లు కొనియాడారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నట్లుగా ఆర్టికల్–370 రద్దు,అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, ఉగ్రవాద నిర్మూలనకు కఠిన చర్యలు వంటి చారిత్రాత్మక నిర్ణయాలను మోదీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.దేశ గౌరవం, అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ప్రపంచంలో అరుదైన రీతిలో ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న 12 ఏళ్ల కాలంలో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా దేశ సేవలో నిమగ్నమైన నాయకుడు నరేంద్ర మోదీ అని కొనియాడారు.తన తల్లి మరణించిన రోజున కూడా వ్యక్తిగత విషాదాన్ని పక్కనపెట్టి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని విధి నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప నాయకుడు మోదీ అని పేర్కొన్నారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో తాను "ప్రధానమంత్రి కాదు.. ప్రధాన సేవకుడిని" అని చెప్పిన మోదీ, గత 12 ఏళ్లలో ఆ మాటలను చేతల్లో చూపించి నిరూపించారని తెలిపారు.నీతి,నిజాయితీ, పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ అవినీతి ఆరోపణలకు తావులేకుండా పరిపాలన అందిస్తున్న నాయకుడు నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకత్వం మోదీదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,గద్వాల ఎంపీ డీకే అరుణ,బీజేపీ రాజ్య సభ సభ్యుడు కే.లక్ష్మణ్,మేడ్చల్ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్,కార్పొరేటర్లు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ కు పాకిస్థాన్ మాస్టర్ స్ట్రోక్.. ఏకంగా 3 లక్షల కోట్లతో బిగ్ స్కెచ్..!!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12 :**
భారత్– పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటోంది. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్– భారత్ మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. గతేడాది ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దానికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. వందలమంది ఉగ్రమూకల్ని హతమార్చింది. అంతేకాక పాకిస్థాన్ పై దౌత్య పరంగా, ఆర్థిక పరంగా అత్యంత కఠినమైన వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకుంది. సింధూ నది జలాల పంపిణీని నిలిపివేసింది.అయితే భారత్ తీరుపై పాకిస్థాన్ రకరకాలుగా కుట్రలు పన్నుతోంది. ఇటీవలికాలంలో ఏకంగా ఆరు శాటిలైట్స్ ను ప్రయోగించి అంతరిక్షకేంద్రం నుంచి భారత్ సరిహద్దులు, సైనికుల కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది పాకిస్థాన్. ఈ మేరకు పాకిస్థాన్ అన్నివిధాలుగా చైనా సాయం చేస్తోంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకోనుంది పాకిస్థాన్.. తన రక్షణ బడ్జెట్ ను అమాంతం పెంచనుంది. భారత్ తో ఢీ అంటే ఢీ అనేందుకు కాలు దువ్వుతోంది.ఇవాళ పాకిస్థాన్ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. అయితే ఎన్నడూ లేని విధంగా ఈ సారి పాకిస్థాన్ రక్షణ రంగం బలోపేతం కోసం 3 వేల బిలియన్ డాలర్లకు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. అంటే ఏకంగా 3 లక్షల కోట్లను కేటాయించనున్నట్లు స్పష్టం అవుతోంది. గతేడాది 2,500 బిలియన్ డాలర్లను మాత్రమే రక్షణ రంగానికి పాకిస్థాన్ కేటాయించింది. కానీ ఈ సారి ఆ బడ్జెట్ ను మరింతగా పెంచేసింది. ఈ నేపథ్యంలో చైనా సాయంతో పాకిస్థాన్.. భారత్ పై యుద్ధానికి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రక్షణ రంగం బలోపేతం విషయంలో పూర్తిగా చైనా, టర్కీ దేశాలపై పాకిస్థాన్ ఆధారపడుతోంది. మున్ముందు చైనా నుంచి మరిన్ని అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేసి భారత్ కు సవాళ్లు విసరాలని పాకిస్థాన్ చూస్తున్నట్లు స్పష్టం అవుతోంది.మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల



కారణంగా ప్రపంచ దేశాలు తీవ్ర సంక్షోభంలో మునిగిపోయాయి. ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేసింది. దాంతో చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోయి అనేక దేశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇక అసలే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్న పాకిస్థాన్.. పెనంలోంచి పొయ్యిలో పడింది. ఓవైపు దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. నిరుద్యోగం ఆకాశాన్ని తాకుతోంది. కానీ పాకిస్థాన్ మాత్రం దేశ ప్రజల అవసరాలను తీర్చకుండా రక్షణ రంగంపైనే ఆసక్తి కనబరుస్తో

# భాగ్యనగరంలో మేధావుల సదస్సు కార్యక్రమం

**పాల్గొన్న కొంపల్లి డివిజన్ బీజేపీ నాయకులు**

**బోయినపల్లి, జూన్ 12, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** భారత ప్రధానిగా నరేంద్ర మోదీ అందించిన 12 సంవత్సరాల సుపరిపాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం పై శుక్రవారం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని గాయత్రి గార్డెన్ (సిఖ్ విలేజ్) ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మేధావుల సదస్సు సమావేశానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రివర్యులు రాజ్ నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించగా కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, జాతీయ ఓబీసీ అధ్యక్షులు కె.లక్ష్మణ్, మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, గద్వాల్ ఎంపీ డి.కె.అరుణ,శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, శాసన మండలి సభ్యులు ఏ.వి.ఎన్ రెడ్డి, అంజి రెడ్డి, మల్కా కొమురయ్య హాజరయ్యారు. 12 వసంతాలుగా నిర్విరామంగా, ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా భారతావని సేవలో నిమగ్నమైన మన భారత ప్రధాని నరేంద్ర మోడీ సుస్థిరమైన పాలన, పుష్కర కాలంలో జరిగిన దేశ ప్రగతి గురుంచి ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పెద్ద బుద్ధుల సతీష్ సాగర్,జిల్లా కన్వీనర్ డా.ఎస్ మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, మహిళా మోర్చ నాయకులు సరిత రావు, జిల్లా కార్యదర్శి భరత్ సింహ రెడ్డి మరియు సహచర డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. కొంపల్లి డివిజన్ నుండి విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ సంగమేశ్వర్, బీజేపీ నాయకులు చక్రధర్, నరసింహ, మధు, దుర్గా అశోక్, నరసింహ, నర్సింగ్ రావు, మహేందర్ సాగర్, రమేష్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి ఏడాదిలోనే ప్రైవేటు స్థలంగా ఎలా మారింది?

**ఎమ్మెల్యే భూములను ఎందుకు కాపాడలేకపోతున్నారు?**

**బీ.ఆర్.ఎస్ నేత మన్నే క్రిశాంక్ ఆవేదన**

**కంటోన్మెంట్, జూన్ 12, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివాదాస్పద సర్వే నంబర్ 157/1 ప్రభుత్వ భూమి వ్యవహారంపై బీఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్ పలు ప్రశ్నలు లేవనెత్తారు.శుక్రవారం ఆ భూమిని పరిశీలించిన తరువాత, పోలీసుల అనుమతితో అక్కడే మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిగా ఉన్న స్థలం ఒక్క ఏడాదిలోనే ప్రైవేటు భూమిగా ఎలా మారిందని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లిందనే విషయంపై స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్, సంబంధిత అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే సాయన్న తన హయాంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుబడి పనిచేశారని, ప్రస్తుతం అలాంటి చొరవ కనిపించడం లేదని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించిన ఆరు వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఈ భూమిని ఎందుకు వినియోగించలేదని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం బోయినపల్లి మార్కెట్ యార్డు సమీపంలోని ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌లకు వినతిపత్రం అందజేశారని గుర్తు చేశారు. అందుకు సంబంధించిన ఫొటోలను మీడియాకు చూపిస్తూ, ఇదే భూమి అని పేర్కొన్నారు. అలాంటి ప్రభుత్వ భూమి ఏడాదిలోనే ప్రైవేటు భూమిగా ఎలా మారిందని ప్రశ్నించిన ఆయన, మాజీ ఎమ్మెల్యే సాయన్న భూములను కాపాడితే ప్రస్తుత ఎమ్మెల్యే ఎందుకు కాపాడలేకపోతున్నారని నిలదీశారు. ఎమ్మార్వో, ఆర్డీవో, కంటోన్మెంట్ బోర్డు చర్యలపై స్పందించకపోవడం, కోర్టులో సవాలు చేయకపోవడం వెనుక కారణాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని




చెప్పి రెండేళ్లు గడిచినా పనులు ప్రారంభం కాలేదని, పేద ప్రజలకు ఆశలు చూపించి ఇప్పుడు మౌనం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడకుండా ప్రైవేటు వ్యక్తులు హద్దులు ఏర్పాటు చేస్తుంటే ప్రభుత్వం, తహసీల్దార్, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ప్రభుత్వ భూములు పేదలకే చెందాలని, లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పేదల పక్షాన ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ అంశాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## సికింద్రాబాద్‌లో హిర సంతానోత్పత్తి కేంద్ర ప్రారంభోత్సవం

### పాల్గొన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే శ్రీగణేష్





**వెస్ట్ మారెడ్పల్లి, జూన్ 12,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని గుప్తా ఎన్‌క్లేవ్ ఆశ్విన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హిర సంతానోత్పత్తి కేంద్రాన్ని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్.అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటైన హిర సంతానోత్పత్తి కేంద్రం సంతానం కోసం ఎదురుచూస్తున్న ఎంతో మంది జంటలకు కొత్త ఆశలు నింపుతుంది. అత్యాధునిక వైద్య సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఈ సెంటర్ ప్రజలకు అందుబాటులో ఉండటం అభినందనీయం. డాక్టర్ ఫజలున్నీసా మరియు డాక్టర్ సుజన భట్టారు సేవలకు నా హృదయపూర్వక అభినందనలు. ప్రజారోగ్యానికి ఇలాంటి ప్రత్యేక వైద్య కేంద్రాలు మరింత అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్,కంటోన్మెంట్ వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హిర సంతానోత్పత్తి కేంద్ర డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డం చెండమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా అన్నదానం...

### తన మాతృమూర్తి వర్ధంతి సందర్భంగా అన్నదానం చేసిన గడ్డం సిద్ధులు...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జైన్ మందిర్ ఆవరణలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గడ్డం సిద్ధులు మాతృమూర్తి (అమ్మ) గడ్డం చెండమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం సిద్ధులు మాట్లాడుతూ అమ్మ వర్ధంతిని పురస్కరించుకొని నిరుపేద కుటుంబాలకు అన్నదానం చేయడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చాడ నాగరాజు, బెదరపోయిన శంకరయ్య, దాసరి ఆంజనేయులు, గుర్రాల బాలరాజు, మాటూరి నరసింహులు, దేగల ప్రభాకర్, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, ఆరె మల్లేష్ గౌడ్, ప్రొద్దుటూరి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ పల్స్

### మారిపోతున్న ముంబై ముఖచిత్రం..

## ధారవిలోని షాహునగర్ వాసుల తరలింపు షురూ!


**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12 :** ముంబైలోని ధారవి పునరాభివృద్ధి ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద పట్టణ పునరుద్ధరణ కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. దశాబ్దాలుగా ముంబై నగర హృదయభాగంలో ఉన్న ఈ ప్రాంతాన్ని అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన నివాస, వాణిజ్య సముదాయంగా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. తాజాగా, షాహు నగర్ నివాసితుల తరలింపును బృహన్ ముంబై మునిసిపల్ కార్పొరేషన్ ప్రారంభించడంతో ఈ భారీ ప్రాజెక్టు ఒక కీలకమైన దశలోకి అడుగుపెట్టింది. ఈ చర్య ధారవి రూపురేఖలను మార్చే క్రమంలో ఒక మైలురాయిగా పరిగణించబడుతోంది.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును మహారాష్ట్ర ప్రభుత్వం మరియు అదానీ గ్రూప్ కలిసి 'ధారవి పునరాభివృద్ధి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్' అనే ప్రత్యేక ప్రయోజన వాహనం ద్వారా చేపడుతున్నాయి. ఇది ఒక ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనాలో జరుగుతున్న భారీ నిర్మాణం. ఈ ప్రాజెక్టులో అదానీ గ్రూపుకు 80 శాతం వాటా ఉండగా, ప్రభుత్వం మిగిలిన 20 శాతం వాటాను కలిగి ఉంది. నవభారత్ మెగా డెవలపర్స్ వంటి అనుభవజ్ఞులైన సంస్థల భాగస్వామ్యంతో, పారదర్శకమైన మరియు వేగవంతమైన నిర్మాణ ప్రక్రియను అమలు చేయడానికి అధికారులు ప్లాన్ చేస్తున్నారు.సుమారు 10 లక్షల మందికి పునరావాసం కల్పించడం మరియు వారికి సొంత గృహాలను అందించడం ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యం. ఆధునిక గృహాల నిర్మాణం మాత్రమే కాకుండా, పక్కా డ్రైనేజీ వ్యవస్థ, స్వచ్ఛమైన నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు మరియు మెరుగైన రోడ్డు మార్గాలను ఏర్పాటు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. నిర్మాణం పూర్తయ్యాక, నివాసితులకు కనీస వసతులు కల్పించడమే కాకుండా, పదేళ్ల పాటు ఆయా భవనాల మరియు ప్రాంతాల నిర్వహణ బాధ్యతను కూడా డెవలపర్లే చూసుకుంటారు. దీనివల్ల నివాసితులకు దీర్ఘకాలిక భద్రత మరియు సౌకర్యం లభిస్తుంది.

**ప్రస్తుత పరిస్థితి పురోగతి**

ప్రస్తుతం షాహు నగర్‌లోని 900 మంది అద్దెదారులను వారి ప్రస్తుత నివాసాల నుండి తరలిస్తున్నారు. స్థానిక ప్రజల సహకారంతో నిర్మాణ పనుల కోసం భూమిని సిద్ధం చేయడం తక్షణ లక్ష్యం. ఈ ప్రక్రియ వల్ల అభివృద్ధి పనులు త్వరితగతిన ముందుకు సాగుతాయి. ఈ మొత్తం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2028 నాటికి సుమారు 10,000 కొత్త ఇళ్లను నిర్మించి, అర్హులైన వారికి అందించాలని గడువు పెట్టుకున్నారు. పనులు దశలవారీగా ముందుకు సాగుతున్నాయి, దీనివల్ల స్థానికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.ప్రజలను తరలించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుండి వస్తున్న అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని, నివాసితులకు ప్రభుత్వం రెండు రకాల ఎంపికలను ఇచ్చింది. మొదటిది, వారు ధారవి సెక్టార్ 5లోని మ్హాడా భవనాల్లో ఉండవచ్చు. అక్కడ ప్రాథమిక అవసరాలు తీర్చేలా 500 గృహ యూనిట్లను సిద్ధం చేశారు. ఒకవేళ అది ఇష్టం లేని వారు, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం తీసుకుని తమకు నచ్చిన చోట అద్దెకు కూడా వెళ్ళవచ్చు. ఈ విధానం వల్ల ఎవరినీ బలవంతంగా కాకుండా, వారి అంగీకారంతోనే తరలింపు ప్రక్రియ జరుగుతోంది.

**అద్దె ఆర్థిక సహాయ వివరాలు**

తరలింపు ప్రక్రియలో నివాసితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. నివాసితుల



వైశాల్యాన్ని బట్టి ప్రభుత్వం నెలవారీ అద్దె భత్యాన్ని చెల్లిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలు కింది విధంగా ఉన్నాయి:

| గృహ వైశాల్యం (చదరపు అడుగులు) | నెలవారీ అద్దె సహాయం (రూపాయల్లో) |
|---|---|
| 275 వరకు | 22,000 |
| 276 - 375 వరకు | 25,000 |
| 376 - 500 వరకు | 30,000 |

ఈ ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ద్వారా పారదర్శకతను పాటిస్తున్నారు. అంతేకాకుండా, పూర్తయిన తర్వాత వారికి కేటాయించే కొత్త ఇళ్లు, ఇప్పుడున్న ఇళ్ల కంటే మెరుగైన గాలి, వెలుతురు మరియు సురక్షితమైన నిర్మాణ ప్రమాణాలతో కూడి ఉంటాయి. ధారవిలో తరతరాలుగా కొనసాగుతున్న వ్యాపారాలను దెబ్బతీయకుండా, వాటికి కూడా ప్రత్యేక వాణిజ్య చోటు దక్కేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, ధారవి ఒక మురికివాడ నుండి అంతర్జాతీయ స్థాయి వాణిజ్య కేంద్రంగా మారే అవకాశం ఉంది, ఇది ముంబై నగర అభివృద్ధికి ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుంది.

## కొత్త విద్యా సంవత్సరానికి ముందే రోడ్డు పూర్తి చేయండి

### విద్యార్థుల భద్రత కోసం దేశబోయిన శ్రీనువాస్ యాదవ్ విజ్ఞప్తి



**హైదరాబాద్ పల్స్, జూన్ 12, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ పట్టణంలోని ముత్యాలమ్మ గుడి నుంచి సెయింట్ ఆగ్నేష్ పాఠశాల వరకు సాగుతున్న ప్రధాన రహదారి నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని పట్టణ సామాజిక కార్యకర్త దేశబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను శు క్రవారం కోరారు. మరో రెండు రోజుల్లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రహదారి పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అధిక సంఖ్యలో ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ మార్గాన్ని వినియోగిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం రహదారి పనులు అసంపూర్తిగా ఉండటంతో దుమ్ము, మట్టి, గుంతలు, రాళ్ల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు పాఠశాలలకు వెళ్లే సమయంలో జారి పడే ప్రమాదం, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని రహదారి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేసి, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే సమస్యను గుర్తించి పరిష్కరించడం బాధ్యతాయుతమైన పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, డోర్నకల్ పట్టణ ప్రజల తరఫున చేతులెత్తి వేడుకుంటున్నానని దేశబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

## ఆలేరులో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకుల సమావేశం....

### సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ చామల, ప్రభుత్వ విప్ ఐలయ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఉమ్మడి నల్గొండ (యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట) జిల్లాల మహిళా కాంగ్రెస్ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి నీలం పద్మ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, మహిళా కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి బండ్రు శోభారాణి, సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి టి. అనురాధ, మరియు నల్గొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి గోపగాని మాధవి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ... దేశంలో మరియు రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రతాంబూలం ఇస్తుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనదని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాళ్లు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని రాష్ట్రస్థాయి ప్రతినిధులు, నియోజకవర్గాల మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షురాళ్లు, మరియు పెద్ద సంఖ్యలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకురాళ్లు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.